## కౌంటర్ టెర్రరిజం పై BRICS జాయింట్ వర్కింగ్ గ్రూప్ మొదటి సమావేశము

## (సెప్టెంబర్ 14, 2016)

సెప్టెంబర్ 14, 2016

BRICS అధ్యక్షునిగా, కౌంటర్ టెర్రరిజం పై BRICS జాయింట్ వర్కింగ్ గ్రూప్ మొదటి సమావేశాన్ని భారత్ 14 సెప్టెంబర్, 2016 న న్యూ ఢిల్లీ లో నిర్వహించింది. ఈ సమావేశములో అన్ని BRICS సభ్య దేశాల నుండి డేలిగేషన్లు పాల్గొన్నాయి.

సమావేశాన్ని విదేశాంగ శాఖలో సంయుక్త కార్యదర్శి (PP&R) శ్రీ సంతోష్ ఝా ప్రారంబించారు. బ్రెజిల్ డెలిగేషన్ కు అంబాసిడర్ నెల్సన్ ఆంటోనియో తబజర దే ఒలివేర, చైనా డెలిగేషన్ కు Mr లియు గుంగ్యువన్, రష్యా డెలిగేషన్ కు Mr ఇల్య రోగాచేవ్ మరియు సౌత్ ఆఫ్రికా డెలిగేషన్ కు Mr నకంపే మైఖేల్ నేతృత్వం వహించారు.

తీవ్రవాదానికి సంబంధించిన అనేక అంశాలు అనగా దేశీయ దృష్టికోణాలు మరియు పొంచి వున్న ముప్పు పై అంచనాలు మరియు సామర్థ్య పెంపుదల పై BRICS సభ్య దేశాల మధ్య సహకారం, సమాచారము పంచుకొనుట, టెక్నాలజీ పంచుకొనుట, ఆన్లైన్ రాడికలైజషన్ ను ఎదుర్కొనుట మరియు ఐక్య రాజ్య సమితి మరియు ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్సు వంటి బహుముఖ వేదికలలో సహకారం వంటి విషయాలపై సమావేశం చర్చించింది.

చర్చలు సూటైన మరియు స్నేహపూర్వక వాతావరణం లో జరిగాయి. ఈ చర్చలు తీవ్రవాదం అంశంపై BRICS సభ్య దేశాల మధ్య మరింత అవగాహనను పెంచడానికి తోడ్పడ్డాయి మరియు పాల్గొన్న అందరు సభ్యులు రాబోయే సంవత్సరాలలో ఈ అంశాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని అంగీకరించారు.

న్యూ ఢిల్లీ
సెప్టెంబర్ 14, 2016